RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక
నేటి ప్రసాదం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
తెలుగు రాష్ట్రాల్లో
విలేకరులు కావలెను.
అర్హతలు:
• పత్రికారంగంలో ఆసక్తి కలిగి ఉండాలి.
• తెలుగు భాషపై పట్టు ఉండాలి.
• రిపోర్టింగ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.
• స్థానిక సంఘటనలు వెలికితీసే అవగాహన ఉండాలి.
• సమాజ సేవ చేయగల ఉత్సాహం ఉండాలి.
• అనుభవం లేనివారికి శిక్షణ ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి:
+91 90004 05386

హైదరాబాద్ | మంగళవారం 8-9-2026 | సంచిక: 13 | సంఖ్య: 341 పేజీలు: 8 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి

## తెలంగాణలో ఓటర్ల జాబితాపై ఈసీ కీలక నిర్ణయం..

మరోసారి గడువు పెంపు

క్లెయిమ్స్, అభ్యంతరాలకు అక్టోబర్ 7 వరకు అవకాశం

నవంబర్ 5లోగా పరిశీలన, పరిష్కారం.. 9న తుది జాబితా



2లో

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీసులకు పట్టుబడ్డ యూట్యూబర్ నందన..

లుక్‌అవుట్ నోటీసుల నేపథ్యంలో శంషాబాద్‌లో నందనను గుర్తించిన పోలీసులు

లండన్‌లో ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలు

ఆర్‌జీఐఏ పోలీసులు నందనను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగింత



2లో

## డీఎస్సీలో భారీ స్కామ్

మంత్రి లోకేశ్ రాజీనామా చేసి, సీబీఐతో విచారణ జరిపించాలి: సజ్జల

డీఎస్సీ నియామకాల్లో భారీ స్కామ్ జరిగిందని వైసీపీ ఆరోపణ

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

ఇది 'క్యాష్ ఫర్ టీచర్ పోస్ట్' స్కామ్ అని, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్



# అసెంబ్లీ గేటు వద్ద హైడ్రామా..

### నల్ల చొక్కాలపై నో ఎంట్రీ

కేటీఆర్‌కు గాయాలు, చిరిగిన హరీశ్ రావు చొక్క

కాంగ్రెస్ 1,000 రోజుల పాలనపై నిరసనకు వెళ్లిన బీఆర్‌ఎస్..

అసెంబ్లీ వద్ద ఒక్కసారిగా ఉద్రిక్తత

అసెంబ్లీ ముందు బీఆర్‌ఎస్ వర్సెస్ పోలీసులు

నల్ల దుస్తులతో సభకు వెళ్లే ప్రయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు

తోపులాటలో కేటీఆర్ తలకు గాయం..

చిరిగిన హరీశ్‌రావుతో సహా పలువురి దుస్తులు





హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ పరిసరాల్లో సోమవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ 1,000 రోజుల పాలనను నిరసిస్తూ నల్ల దుస్తులతో సభకు చేరుకున్న బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులకు ప్రవేశం కల్పించకపోవడంతో పరిస్థితి ఒక్కసారిగా వేడెక్కింది.

2లో





## స్పీకర్‌పై వ్యాఖ్యల వివాదం..

తాతా మధు కీలక వివరణ

తాను అనని మాటలను తనకు ఆపాదిస్తున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ వెల్లడి

స్పీకర్ పదవికి, గడ్డం ప్రసాద్‌కు తనకు పూర్తి గౌరవం ఉందని స్పష్టీకరణ

తన మాటల్లో అభ్యంతరకర భావం ఉన్నట్లు భావిస్తే వెనక్కి తీసుకుంటానని ప్రకటన

# తాతా మధును డిస్మిస్ చేయాలి..

కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే: సీఎం రేవంత్ డిమాండ్

స్పీకర్ గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ తాతా మధుపై సీఎం ఆగ్రహం

ఈ వ్యవహారంపై రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన అవసరం ఉందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్య

22ఏ, ధరణి అంశాలపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టీకరణ



హైదరాబాద్:శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల వివాదం అసెంబ్లీలో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని, లేదంటే పార్టీ నుంచి తొలగించాలని బీఆర్‌ఎస్ నాయకత్వాన్ని కోరారు.సోమవారం సభలో ఈ అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి.. స్పీకర్ స్థానానికి ఉన్న గౌరవాన్ని కాపాడటం

2లో

2లో



## కుప్పంలో టీచర్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన విద్యాశాఖ..

కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

కుప్పంలో మాజీ సైనికుడైన టీచర్‌పై తరగతి గదిలో దాడి

గురుపూజోత్సవం రోజే విద్యార్థుల ముందే అమానుష ఘటన

మీడియా ప్రతినిధులమని బెదిరించిన ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు

స్పోర్ట్స్ కోటా టీచర్లే లక్ష్యంగా బెదిరింపుల దందా నడుస్తోందని వెల్లడి

ఉపాధ్యాయుల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ప్రభుత్వం

# కార్యకర్తలే పార్టీకి బలం..

- వారిని ఉన్నతస్థాయికి తీసుకురండి: లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో చంద్రబాబు
- కార్యకర్తలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం సూచన
- సమస్యల పరిష్కారంలో మంత్రులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టీకరణ
- స్వర్ణాంధ్ర విజన్-2047ను క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని పిలుపు
- ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి నియోజకవర్గానికి రూ.1 కోటి కేటాయింపు
- టెక్నాలజీతో వందేళ్ల పనిని పదేళ్లలో పూర్తి చేయవచ్చన్న ముఖ్యమంత్రి



తెలుగుదేశం పార్టీ నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల రాజకీయ, ఆర్థిక సాధికారతకు కృషి చేయాలని, అదే సమయంలో స్వర్ణాంధ్ర విజన్-2047ను క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని స్పష్టం చేశారు. కార్యకర్త బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని, వారిని నిరాశకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఆయన ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "టీడీపీ కార్యకర్త హుషారుగా ఉంటే గెలుపును ఎవరూ ఆపలేరు.

2లో

## రేవంత్ క్షమాపణ చెప్పే వరకు వదలం..

సభా ఘటనపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై పోలీసుల తీరును తప్పుబట్టిన కేటీఆర్

రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు.. సీఎం రాజీనామాకు డిమాండ్



## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. 12 మంది దుర్మరణం

ఉత్తరప్రదేశ్‌లోని బాఘ్‌పత్‌లో పికప్ వాహనం బోల్తా

ప్రమాదంలో 12 మంది మృతి, పదుల సంఖ్యలో గాయాలు

రాజస్థాన్ నుంచి బదౌన్ వెళ్తుండగా అర్ధరాత్రి ఘటన

డివైడర్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా

మృతుల కుటుంబాల కోసం పోలీసులు హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు

## దళిత స్పీకర్ పై అహంకార వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమానించడమే

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ**

**బీ ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై తీవ్ర ఖండన**



పటాన్చెరు: పటాన్‌చెరు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసి బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభాపతి స్థానంలో ఉన్న దళిత నాయకుడిని ఉద్దేశించి ఇష్టారీతిన వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ పార్టీకి ఉన్న దళిత వ్యతిరేక భావజాలానికి, అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ విలువలను కించపరిచేలా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించడం సరికాదన్నారు.

**బహిరంగ క్షమాపణ చెప్పాలి**

స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు దళిత సమాజానికి తాతా మధు, బీఆర్ఎస్ అధినాయకత్వం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బాలమురళి కృష్ణ డిమాండ్ చేశారు. సభాపతి గౌరవాన్ని దిగజార్చేలా అసెంబ్లీ ప్రాంగణంలో వ్యవహరించిన ఎమ్మెల్సీ తాతా మధుపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆందోళనలు తీవ్రతరం చేస్తాం**

దళిత వర్గానికి చెందిన నాయకుడు అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉండటాన్ని ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని బాలమురళి కృష్ణ విమర్శించారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత, బహుజన సంఘాల భాగస్వామ్యంతో ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఎమ్మెల్యేలను అడ్డుకుంటే కుదరదు.. పోలీసులకు హైకోర్టు షాక్!

**అసెంబ్లీకి వెళ్లే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆటంకం కలిగించొద్దని ఆదేశం**

**మహిళా సభ్యులపై దురుసుగా వ్యవహరించిన పోలీసులపై చర్యలకు ఆదేశాలు**

**ఘటనపై నివేదిక ఇవ్వాలని డీజీపీకి సూచన.. రెండు వారాలకు విచారణ వాయిదా**

**హైదరాబాద్, సెప్టెంబర్ 7 (నేటి ప్రస్థానం):** శాసనసభ్యుల విధులకు ఆటంకం కలిగించేలా పోలీసులు వ్యవహరించరాదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. అసెంబ్లీ ప్రాంగణానికి హాజరయ్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మార్గమధ్యంలో నిలువరించకుండా చూడాలని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించింది. సభ్యులు సభా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే దానిపై నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌కే ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ శాసనసభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. తమను సభలోకి ప్రవేశించకుండా పోలీసులు నిలువరించారంటూ వారు అత్యవసరంగా లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం హోంశాఖ తరఫు ప్రభుత్వ న్యాయవాదికి నోటీసులు జారీ చేసింది. సోమవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడంతో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వ వైఖరికి నిరసనగా నల్ల టీషర్టులతో సభకు వచ్చారు. గేటు వద్దకు చేరుకున్న సమయంలో పోలీసులు వారిని లోపలికి వెళ్లకుండా నిలిపివేయడంతో ఇరువర్గాల





మధ్య కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ పరిణామాలనే పిటిషన్‌లో ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు వ్యవహరించిన తీరుపైనా హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఘటనకు బాధ్యులైన సిబ్బందిని గుర్తించే ప్రక్రియ చేపట్టాలని హోంశాఖను ఆదేశించింది. మహిళా శాసనసభ్యులపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సూచించింది. అంతేకాకుండా మొత్తం ఘటనకు





సంబంధించిన వివరాలతో నివేదికను న్యాయస్థానానికి సమర్పించాలని డీజీపీని ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను రెండు వారాల తర్వాత చేపట్టనున్నట్లు హైకోర్టు తెలిపింది.

# గణేశ్ ఉత్సవాలకు పకడ్బందీ భద్రత!

**నిమజ్జనం మార్గాలపై ప్రత్యేక నిఘా.. డీజీపీ కీలక ఆదేశాలు**

**నిమజ్జనం వరకు కట్టుదిట్టమైన భద్రత.. అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నజర్**

**గణేశ్ మండపాల జియో ట్యాగింగ్.. ఉత్సవాలకు పోలీసుల పకడ్బందీ ప్లాన్**

**మండపాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి నిరంతరం పర్యవేక్షణ**

**నిమజ్జనం మార్గాలు, రోడ్లు, వంతెనల వద్ద అదనపు బలగాలు**

**అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా**

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (నేటి ప్రస్థానం):గణేశ్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ పోలీసు అధికారులను ఆదేశించారు. మండపాల నుంచి నిమజ్జన మార్గాల వరకు ప్రతి అంశాన్ని ముందుగానే గుర్తించి పర్యవేక్షించాలని సూచించారు. సెప్టెంబర్ 14 నుంచి



ప్రారంభమయ్యే గణేశ్ ఉత్సవాలు 25న నిమజ్జనంతో ముగియనున్న నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తమైంది. మండపాల భద్రతతో పాటు భారీగా తరలివచ్చే భక్తులు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.ప్రతి గణేశ్ మండపం ఉన్న ప్రాంతం, నిర్వాహకులు, కమిటీ సభ్యులు, నిమజ్జనానికి ఉపయోగించే వాహనాల వివరాలను ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. మండపాల పర్యవేక్షణ కోసం అధికారులకు ప్రత్యేక లాగిన్‌లు ఏర్పాటు చేయనున్నారు. కమిషనర్లు, డీసీపీలు, ఎస్పీలు స్వయంగా మండపాలను సందర్శించి వివరాలను పాయింట్ బుక్స్‌లో నమోదు చేయాలని డీజీపీ



ఆదేశించారు. విద్యుత్, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవడంతోపాటు విద్యుత్, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద వాలంటీర్లను అందుబాటులో ఉంచి సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు.నిమజ్జనం సందర్భంగా వినియోగించే మార్గాలు, రోడ్లు, వంతెనలను ముందుగానే గుర్తించి అవసరమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించాలని ఆదేశించారు. బాంబు డిస్పోజల్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను కూడా అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని స్పష్టం చేశారు. అన్ని గణేశ్ మండపాలను జియో ట్యాగింగ్ చేసి, వాటికి సంబంధించిన భద్రతా చర్యలు, తనిఖీల వివరాలను టీజీ-కాప్ ప్లాట్‌ఫామ్‌లో అప్‌లోడ్ చేయాలని డీజీపీ ఆదేశించారు.

## డబిల్‌పూర్ స్వీట్‌హౌస్‌లో షాకింగ్ సీన్..

- రంగంలోకి ఎస్‌ఓటీ, దాడుల్లో విస్తుపోయే విషయాలు
- కాలం చెల్లిన రసాయనాలు, సింథటిక్ రంగులు గుర్తింపు
- తయారీ ప్రదేశంలో పారిశుధ్య లోపాలపై అధికారుల పరిశీలన
- స్వీట్‌హౌస్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు





**మేడ్చల్:** డబిల్‌పూర్‌లోని ఓ మిఠాయి తయారీ కేంద్రంలో కుత్బుల్లాపూర్ జోన్ ఎస్‌ఓటీ బృందం చేపట్టిన తనిఖీలు కలకలం రేపాయి. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ సాయిరాం మిఠాయి భండార్‌లో నిర్వహించిన సోదాల్లో వినియోగానికి అనర్హమైన రసాయనాలు, కృత్రిమ రంగులు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. మిఠాయిల తయారీకి ఉపయోగించే ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులకు అక్కడ పరిశుభ్రత ప్రమాణాలు పాటించని పరిస్థితులు కనిపించినట్లు తెలుస్తోంది. తయారీ ప్రదేశంలో ఎలుకలు, బొద్దింకలు తిరుగుతున్న విషయాన్ని కూడా అధికారులు గుర్తించినట్లు సమాచారం. తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు భావిస్తున్న రసాయనాలు, సింథటిక్ కలర్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం స్వీట్‌హౌస్ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి మరిన్ని వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# అసెంబ్లీ వద్ద తోపులాట.. నిమ్స్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**గాయపడిన మర్రి రాజశేఖర్ రెడ్డికి నిమ్స్‌లో చికిత్స.. కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై నిరసనలో ఉద్రిక్తత**

హైదరాబాద్:లి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో వైఫల్యాలను నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో లిమల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గాయపడ్డారు.లి అనంతరం వారు నిమ్స్ ఆస్పత్రికి చేరుకుని వైద్యులను సంప్రదించారు. మర్రి రాజశేఖర్ రెడ్డికి గాయాలకు ఫస్ట్ ఎయిడ్ అందించినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

**నల్ల టీషర్టులతో అసెంబ్లీకి..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ నిరసనకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి చేరుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ నిరసన వ్యక్తం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు గాయాలయ్యాయి.

**"ప్రజల పక్షాన పోరాడుతున్న వారిపై ఇదేనా తీరు?"**

ఈ ఘటనపై ఎమ్మెల్యే లిమర్రి రాజశేఖర్ రెడ్డిలి తీవ్రంగా స్పందించారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాలే నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలను ప్రశ్నించేందుకు, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు వచ్చిన ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సరికాదని ఆయన అన్నారు. ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**మహిళా ఎమ్మెల్యేల విషయంలోనూ దురుసు ప్రవర్తన?**

పోలీసుల చర్యలపై బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేసింది. మహిళా ఎమ్మెల్యేలను సైతం పోలీసులు గౌరవం లేకుండా వ్యవహరించారని, తోపులాటలో కొందరి జుట్టు పట్టుకుని లాగారని, చీరలు



లాగారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ ఆరోపణలపై అధికారికంగా పోలీసుల వివరణ వెలువడాల్సి ఉంది.

**నిమ్స్‌లో చికిత్స.. రాజకీయ వేడి మరింత**

అసెంబ్లీ వద్ద జరిగిన తోపులాట అనంతరం గాయపడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిమ్స్‌కు



చేరుకోవడం రాజకీయంగా మరింత వేడి పెంచింది. ఒకవైపు సభలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బీఆర్ఎస్ వ్యూహం కొనసాగుతుండగా, మరోవైపు తమ ఎమ్మెల్యేలపై పోలీసులు వ్యవహరించిన తీరును ఆ పార్టీ తీవ్రంగా తప్పుబడుతోంది. మర్రి రాజశేఖర్ రెడ్డి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న దృశ్యాలు, అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న తోపులాట దృశ్యాలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారాయి. ప్రజా సమస్యలపై పోరాటమా? లేక రాజకీయ నిరసనల పేరుతో సభా కార్యకలాపాలకు ఆటంకమా? అనే అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది.



# కాంగ్రెస్ సర్కార్‌పై ఎర్రబెల్లి ఫైర్..

## పాలకుర్తిలో బీఆర్ఎస్ 'వంటా వార్పు'

- ఎన్నికల హామీల అమలుపై మాజీ మంత్రి తీవ్ర విమర్శలు
- కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావించిన ఎర్రబెల్లి
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అరెస్టులపై ఆగ్రహం.. రేవంత్ సర్కార్‌కు హెచ్చరిక

పాలకుర్తి, సెప్టెంబర్ 7 (నేటి ప్రస్థానం): కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన ఆందోళన కార్యక్రమం జనగామ జిల్లా పాలకుర్తిలో రాజకీయ వేడి పెంచింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వంలో జరిగిన నిరసనలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. పాలకుర్తి ప్రధాన కూడలిలో నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. హామీలను నెరవేర్చే విషయంలో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసిందని, ప్రస్తుతం వాటి అమలుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ప్రభుత్వ ప్రతినిధులను నిలదీసే పరిస్థితి వస్తోందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలకుర్తి నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు. ప్రముఖ ఆలయాల అభివృద్ధి, రహదారుల విస్తరణ, తండాలకు ప్రత్యేక గ్రామ పంచాయతీ హోదా, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లామని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వ హయాం లో అభివృద్ధి పనుల పేరుతో అవినీతి జరుగుతోందని ఎర్రబెల్లి ఆరోపించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసుల వ్యవహారశైలిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ఎలాంటి ఒత్తిడికి లోనుకావాల్సిన అవసరం లేదని, కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# తాతా మధుపై వేటు వేయాలి..

**22ఏపై ఏలేటి కొత్త డిమాండ్**

- స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యేలంతా వ్యతిరేకిస్తున్నారని వెల్లడి
- 22ఏ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని పట్టుబాటు
- ధరణి ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను బహిర్గతం చేయాలని ఏలేటి డిమాండ్





హైదరాబాద్, సెప్టెంబర్ 7 (నేటి ప్రస్థానం): 22ఏ భూముల అంశంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వడంతోపాటు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణకు హామీ ఇవ్వాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు ఈ మేరకు హామీ ఇస్తే తమ ఆందోళనను నిలిపివేస్తామని ఆయన ప్రకటించారు. ఈ అంశాన్ని అధికారులపైకి నెట్టే ప్రయత్నాన్ని అంగీకరించబోమని స్పష్టం చేశారు. శాసనసభలో సోమవారం మాట్లాడిన ఏలేటి.. 22ఏ అంశంపై మంత్రి స్వయంగా క్షమాపణలు చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఇప్పుడు మొత్తం బాధ్యత అధికారులదేనంటూ వ్యవహారాన్ని ముగించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఇతర అంశాలను తెరపైకి తీసుకురావడం ద్వారా అసలు విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఏలేటి తప్పుబట్టారు. స్పీకర్ స్థానాన్ని కించపరిచేలా మాట్లాడటం సమంజసం కాదని పేర్కొన్నారు. తాతా మధు ఉపయోగించిన భాషను బీజేపీ శాసనసభ్యులందరి తరఫున తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ వ్యాఖ్యల వెనుక తాతా మధు స్వయంగా మాట్లాడారా? లేక ఎవరైనా అలా మాట్లాడించారా? అనే సందేహాన్ని ఏలేటి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి తాతా మధుపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించే అంశాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా ఈ వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని కోరారు. ధరణి అంశంపైనా ఏలేటి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో జరిగిన వ్యవహారాలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించారా? అని నిలదీశారు. ఆడిట్ పూర్తయి ఉంటే దానికి సంబంధించిన వివరాలను ప్రజలకు అందుబాటులో ఎందుకు ఉంచలేదని ప్రశ్నించారు. ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను బహిరంగపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నల్లచొక్కాతో అసెంబ్లీకి.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అరెస్ట్

## ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేదా? అంటూ పోలీసులను ప్రశ్నించిన ఎమ్మెల్యే

**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్లచొక్కా ధరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు ఆయన అసెంబ్లీకి చేరుకోగా, నల్ల దుస్తులతో లోపలికి ప్రవేశించడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు నల్లచొక్కా ధరించి అసెంబ్లీకి వస్తే అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని పోలీసులను నిలదీశారు. ప్రభుత్వం, పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల పాశవికంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు నల్ల దుస్తులు ధరించడం తమ నిరసనలో భాగమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పోలీసుల చర్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

# రోళ్లవాగుకు ఇక లైన్ క్లియర్?

## అటవీ అనుమతుల కోసం కీలక నిర్ణయం

- ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కమిటీ
- ఈ నెల 10న మరోసారి ఉన్నతస్థాయి అధికారుల భేటీ
- పీసీసీఎఫ్‌తో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చర్చలు.. వెంటనే అధికారులతో జూమ్ సమావేశం
- రోళ్లవాగుకు అటవీ అనుమతులపై కదలిక.. ప్రత్యేక కమిటీ ఏర్పాటు



హైదరాబాద్, సెప్టెంబర్ 7 (నేటి ప్రస్థానం): జగిత్యాల ప్రాంత రైతులు, ప్రజలు చాలాకాలంగా ఎదురుచూస్తున్న రోళ్లవాగు ప్రాజెక్టు విషయంలో మరో ముందడుగు పడింది. ప్రాజెక్టుకు అవసరమైన అటవీ శాఖ క్లియరెన్స్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు పీసీసీఎఫ్ వినయ్‌కుమార్ వెల్లడించారు. ఈ అంశంపై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హైదరాబాద్‌లో పీసీసీఎఫ్ వినయ్‌కుమార్‌ను కలిసి ప్రాజెక్టు పరిస్థితిని వివరించారు. అటవీ భూములకు సంబంధించిన అనుమతులు త్వరగా లభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థనకు స్పందించిన పీసీసీఎఫ్.. ఇరిగేషన్ ఎస్ఈ, జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ)తో వెంటనే జూమ్ ద్వారా అధికారిక సమావేశాన్ని నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అటవీ అనుమతుల అంశంపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ప్రక్రియలో ఎదురవుతున్న అంశాలను పరిశీలించి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనుమతుల ప్రక్రియలో పురోగతిని పరిశీలించేందుకు ఈ నెల 10న మరో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో ఇప్పటివరకు జరిగిన ప్రక్రియతో పాటు తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరగనుంది. రోళ్లవాగు ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు సాధించి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి నిరంతరం ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు. అటవీ శాఖ నుంచి అనుమతులు త్వరగా వచ్చేలా సంబంధిత అధికారులతో సమన్వయం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపుతున్న మెదక్ జిల్లా రైతాంగం

**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్**



**మెదక్/ నర్సాపూర్:** మెదక్: జిల్లాలోని రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయం అందించే ఆయిల్‌పామ్ సాగు వైపు ఆసక్తి చూపుతున్నారనీ జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ అన్నారు. సోమవారం కొల్చారం మండలంలోని తుక్కపూర్ గ్రామాలలో దుర్గ రాణి వ్యవసాయ భూమి తో పాటు వివిధ మండలలో ఈరోజు 29 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేశారని చెప్పారుఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సాగుకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉండటంతో జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందనీ,ఆయిల్‌పామ్ పంటకు నీటి వసతి ఉన్న భూములు అనుకూలంగా ఉంటాయని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారన్నారుజిల్లా లక్ష్యం 2500 ఎకరాల్లో పంట నమోదు కోసం ఉద్యానవన శాఖ అధికారులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పంట సాగు విధానం, మొక్కల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, తెగుళ్ల నివారణ, అంతర పంటల సాగు తదితర అంశాలపై రైతులకు శిక్షణ, సాంకేతిక సూచనలు అందిస్తున్నారనీ పేర్కొన్నారు ఆయిల్‌పామ్ సాగు ద్వారా దీర్ఘకాలికంగా ఆదాయం పొందే అవకాశం ఉండటంతో రైతులు ఈ పంటపై ఆసక్తి కనబరుస్తున్నారనీ, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, నాణ్యమైన మొక్కల సరఫరా, సాగు సాంకేతికతపై మార్గదర్శకత్వం వంటి సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారి సూచిస్తున్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును మరింత ప్రోత్సహించేందుకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులు తమ సమీప వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించి ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసచారి,సంబంధిత శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీల అమలు ఏమైంది?

**మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్**



**లక్షెటిపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలు ఏమైందని బీఆర్ఎస్ నాయకులు నిలదీశారు. సోమవారం పట్టణంలోని గాంధీ చౌక్ లో నిరసన తెలిపి అనంతరం ఏంపీడిఓ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్ట వెయ్యి రోజులయినా పట్టించుకోవడం లేదన్నారు. ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేస్తే ఎన్ని సార్లు అయినా రోడ్లపై ధర్నాలు చేయడానికి వెనకాదేది లేదన్నారు. ఎమ్మెల్యే లు, మంత్రులు అక్రమ సంపాదన కు అలవాటు పడి ప్రజలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్దులకు ఫించన్ పెంచుతాము, కల్యాణ లక్ష్మి కి తులం బంగారం కలిపి ఇస్తామన్నారు, వితంతు ఫించన్ పెంచుతామన్నారు ఇలా అన్ని రంగాలకు అన్యాయం చేయడంతో పాటు సీఎం కేసీఆర్ రాజీనామా కోరుతూ వితండవాదం చేయడం కాంగ్రెస్ నాయకులకే దక్కిందన్నారు. 420 హామీలు, 6 గ్యారంటీలు ఎక్కడ అమలు అయ్యాయో చూపాలన్నారు. అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసుల తీరును ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు కాంగ్రెస్ మంచి పాలన అందించడం లేదని అన్నారు. అనంతరం రోడ్డుపై నినాదాలు చేసి, ఏంపీడీఓ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చుంచు చిన్నయ్య,అంకతి గంగాధర్, గరిసే రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కొలనుపాక సోమేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు



**ఆలేరు సెప్టెంబర్ 7:** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలతో పాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని శ్రీ సోమేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కులంపాక ఉపసర్పంచ్ గొట్టం విజయేందర్ రెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ కలపెల్లి శ్రీశైలం వంగపల్లి మాజీ సర్పంచ్ కానుగు బాలరాజు శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి అరె ప్రశాంత్ బండ జహంగీర్ తదిరులు పాల్గొన్నారు.

## యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో అవకాశాలు కల్పించాలి

### ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ వినతి



**ఆలేరు సెప్టెంబర్ 7 :** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పోలీసు ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో తమ సంస్థ సభ్యులకు, విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని కోరుతూ సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ప్రతినిధులు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లపై అవగాహన కల్పించడం, ఎలా చదవాలి, పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, గ్రౌండ్ ప్రాక్టీస్‌ను ఏ విధంగా నిర్వహించాలి తదితర అంశాలపై సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ వాట్సాప్ మాధ్యమం ద్వారా ఉచిత శిక్షణ అందిస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు దాదాపు 200 మంది ఉద్యోగాలు సాధించేందుకు సంస్థ విశేషంగా కృషి చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, సంస్థ ద్వారా ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు సెంటర్‌లో శిక్షణ పొందే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. సంస్థ అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి, మరింత మంది యువతను దేశ సేవలోకి తీసుకురావడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వం తరఫున, తన వంతుగా సహకారం అందిస్తానని, కోరిన విధంగా యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే గ్రామీణ ప్రాంతాల యువతను ప్రోత్సహిస్తూ, వారిని ఉద్యోగులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఫౌండర్, జనరల్ సెక్రటరీ బండారి ప్రసాద్ ముదిరాజ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో తప్పిదం సవరణకు ధ్రువీకరణ పత్రం అందజేత



**ఆలేరు, సెప్టెంబర్ 7:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలో తన తండ్రి పేరు తప్పుగా ప్రచురితమైన నేపథ్యంలో ఆలేరు మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్‌కు ఎన్నికల నమోదు అధికారి కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సోమవారం స్థానిక పోచమ్మవాడలో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి, ఆలేరు డిప్యూటీ తహసీల్దార్ బి. రాందాస్‌కు బొట్ల పరమేశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో నమోదైన తప్పిదాన్ని సరిచేసేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) బి. నాగేందర్, ఎం.డి. ఫాతిమా, కె. వెంకటేష్, కె. సుధీర్, కంప్యూటర్ ఆపరేటర్ పి. నరేష్ పాల్గొన్నారు.



# అసెంబ్లీ గేటు దగ్గర 'దుశ్శాసన పర్వం'..

**హైదరాబాద్, సెప్టెంబర్ 7 (నేటి ప్రస్థానం):** అసెంబ్లీ ప్రాంగణం వద్ద మహిళా సభ్యులతో పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీకి హాజరయ్యే మహిళా ప్రజాప్రతినిధులకే భద్రత లేకపోతే పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత దురదృష్టకరమని మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శాసనసభ చరిత్రలోనే ఈ రోజును చీకటి రోజుగా గుర్తించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. సభకు హాజరయ్యేందుకు వచ్చిన మహిళా సభ్యులతో గొంతు పట్టడం, జుట్టు లాగడం వంటి చర్యలకు పాల్పడటం ఏమిటని ఆమె ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ప్రజాప్రతినిధులకు అవమానం జరిగిందని సునీతా లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిని 'దుశ్శాసన పర్వం'గా భావిస్తున్నామని అన్నారు.





మహిళలను అవమానించడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. దేశ చరిత్రలోనే ఇలాంటి ఘటన చోటుచేసుకుని ఉండకపోవచ్చని ఆమె వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, అసెంబ్లీకి వెళ్తున్న తమను పోలీసులు అడ్డుకున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వం విఫలమైందని తాము ప్రశ్నించడమే తప్ప మరేమీ చేయలేదని అన్నారు. తమను అవమానించేలా వ్యవహరించాలన్న ఆదేశాలు ఎవరి నుంచి వచ్చాయో స్పష్టత రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆ సమయంలో కేటీఆర్ అక్కడికి రాకపోయి ఉంటే మహిళా నేతలను పోలీసులు కింద పడేసి తొక్కేవారేమోనని సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వచ్చే మహిళా సభ్యులకే రక్షణ కల్పించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత తీసుకుని క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## రైతు సమస్యలు పరిష్కరించాలి

### యూరియా యాప్‌ను మండలాల వారీగా నిర్వహించాలి

### కరెంట్ కోతలు లేకుండా చూడాలి.. పాత పద్ధతిలో సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన తెలంగాణ రైతు రక్షణ సమితి



**మెదక్ జిల్లా, సెప్టెంబర్ 7:** తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కమొల్ల మైసయ్య యాదవ్ మాట్లాడుతూ.. రైతులకు యూరియా సకాలంలో అందేలా యూరియా యాప్‌ను మండలాల వారీగా నిర్వహించాలని కోరారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక సమయాలను కేటాయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వర్షాలు సక్రమంగా లేకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి విద్యుత్‌పై ఆధారపడుతు న్నారని తెలిపారు. పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతర సరఫరా అందించాలని కలెక్టర్‌ను కోరారు. పాత పద్ధతిలో రైతు బీమా అమలు చేయాలిరైతు బీమా పథకం గడువు ఆగస్టు 13తో ముగిసిన నేపథ్యంలో గతంలో అమలు చేసిన విధానంలోనే రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన రైతులందరికీ బీమా పథకం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గతంలో సన్న వడ్లలో 33 రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించారని గుర్తుచేశారు. ప్రస్తుతం కేవలం ఏడు రకాలకే రూ.500 బోనస్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం వల్ల అనేక మంది రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. గతంలో మాదిరిగానే సన్న వడ్లకు సంబంధించిన 33 రకాల ధాన్యానికి రూ.500 బోనస్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులుఎదుర్కొంటున్న యూరియా, విద్యుత్, రైతు బీమా, సన్న వడ్ల బోనస్ తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. యూరియా పంపిణీని మండలాల వారీగా నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తామని, విద్యుత్ కొరత లేకుండా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రైతు బీమా, సన్న వడ్ల బోనస్ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలిపినట్లు మైసయ్య యాదవ్ వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పరశురాం యాదవ్, జిల్లా సభ్యులు పెద్దకోళ్ల మల్లేష్తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**లక్షెటిపేట:** లక్షెటిపేట పట్టణంలోని 33/11 కెవి సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్స్ అమర్చుట, మరమ్మతుల కొరకు మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు లక్షెట్టిపేట, ఉత్కూర్ , మొదెల, గంపలపల్లి, ఇటిక్యాల గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. కావున వినియోగదారులు సహకరించాలని లక్షెట్టిపేట విద్యుత్ శాఖ ఏఈ గణేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## 22ఏ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

### ఇందిరాపార్క్ వద్ద బీజేపీ మహాధర్నాకు మద్దతు...

### బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్



**సంగారెడ్డి:** 22ఏ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు మద్దతు తెలిపారు. భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాలో బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు నల్లగండ్ల అశోక్‌కుమార్, గుమ్మడిదల మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి పాల్గొని తమ సంఘీభావాన్ని తెలుపమని జిన్నారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది, అనంతరం డా. నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్ మాట్లాడుతూ... 22ఏ నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో భూ యజమానులు క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం 22ఏ భూముల సమస్యపై సమగ్రంగా పరిశీలించి, అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి భూ యజమానులకు న్యాయం చేయాలని నాయకులు కోరారు. ప్రజల భూ హక్కులను కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు.

# విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలపై నిఘా!




**ఇటీవలి కాలంలో మాదక ద్రవ్యాల పట్టివేత ఆందోళన కలిగిస్తోంది. ఎక్కడికక్క నిత్యం ఎక్కో ఓ చోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఉమమడి తెలుగు రాష్ట్రాల్లో గంజాయి విపరీతంగా సరఫరా అవుతోంది. ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా, డ్రగ్స్ సరఫరా ఆగడం లేదు. చాపకింద నీరులా డ్రగ్స్ రవాణా సాగుతుతోంది. కాలేజీలు, స్కూళ్లు తెరుస్తున్న వేళ ప్రభుత్వాలు అప్పమత్తం కావాలి. మాదక ద్రవ్యాలు చిన్నారులను చిదిమేయకుండా చూడాలి. తల్లిదండ్రులు కూడా  పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలి. ఎవరు ఎవరితో వెళుతున్నారు..ఎక్కడికి అన్నది గుర్తించాలి. మాదక ద్రవ్యాల ముఠాలు విద్యార్థులను లక్ష్యంగా చేసుకని వ్యాపారాలు చేస్తున్నాయి. కఠినంగా వ్యవహరించకపోతే యువత తీవ్ర ప్రమాదంలో పడేలా ఉంది.**

పిల్లల ప్రవర్తనను, వారు ఎక్కడెక్కడి వెళుతున్నారన్నది తల్లిదండ్రుల నిరతంరం గమనించాలి. వారరు ఎవరి వలలో అయినా పడుతున్నారా అన్నది గుర్తించాలి. విద్యా సంస్థల్లో అవసరమైతే చెకింగ్స్ పెట్టాలి. ఈ రకంగా పిల్లలపై దుష్ప్రభావం చూపకుండా చేయాలి. మాదక ద్రవ్యాల ముఠాలు ఇప్పటికే ఐటి రంగాన్ని, సినిమా రంగాన్ని కేడా ప్రభావితం చేస్తున్నాయి. డ్రగ్స్ పార్టీలు కలకలం రేపుతున్నాయి. ఫామ్‌హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ వాడకం పెరిగింది. ఇటీవల పలు కేసుల్లో ఇది నిరూపితం అయ్యింది. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. మాదక ద్రవ్యాలన్నింటిలోనూ ఖరీదైన హెరాయిన్‌ను భారతదేశంలో ప్రతి రోజు సగటున 28 లక్షల మంది ఒక టన్ను మేరకు వినియోగిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపింది. దీన్ని బట్టి మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క హెరాయిన్ ద్వారా భారత్‌లోకి ప్రతి సంవత్సరం 1.44 లక్షల కోట్ల రూపాయల సొమ్ము మనీలాండరింగ్ ద్వారా వస్తుందని కూడా కేంద్రప్రభుత్వ అధ్వర్యంలోని జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ అంచనా వేసింది. ఆరంభంలోనే ఈ అక్రమాన్ని నిర్మూలించడానికి సమగ్ర చర్యలు తీసుకోకపోతే తెలుగు రాష్ట్రాల, పంజాబ్‌కు తేడా లేకుండాపోతుంది. మరీ ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలు లక్ష్యంగా ముఠాలు పనిచేస్తున్నట్లు ఇటీవల గుర్తించారు. పిల్లు మాదక ద్రవ్యాలకు బానిసలైతే వారిని దారిలోకి తీసుకుని రావడం కష్టం. అందువల్ల ఈ ముఠాల మూలాలను కనుగొని వాటిని నిర్మూలించాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో మాదక ద్రవ్యాల రవానా, సేవనం పై కఠిన ఆంక్షలు ఉన్నాయి. అక్కడ చాలామంది కఠిన శిక్షలకు గురవుతున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ కేంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందులు, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు యు.ఏ.ఇ., ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసులు లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసులలో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. మరి కొన్ని కేసులలో స్మగ్లింగ్ ముఠాలు గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాలు కూడా దర్యాప్తునకు సహకరించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. విదేశాలకు అక్రమ రవాణా అటుంచి స్వదేశంలోనూ మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోతోంది. హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా పలు నగరాలలో యువతీయువకులు మాదక ద్రవ్యాల వ్యసనానికి గురవుతున్నారు. గల్ఫ్‌లో పుట్టిపెరిగిన కొంత మంది పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నత విద్యాభ్యాసానికై హైదరాబాద్‌కు పంపించడానికి డ్రగ్స్ కారణంగా భయపడుతున్నారు.  ఈ క్రమంలో స్కూళ్లు, కాలేజీల్లో నిఘా పెంచాలి. పిల్లలు ఎవరితో వెళుతున్నారో గుర్తించాలి. కాలేజీలు, స్కూళ్ల పరిసరాల్లో సిసి కెమెరాలను పెంచాలి. దీంతో పిల్లల యోగక్షేమాలకు కూడా అవకాశం ఏర్పడుతుంది. దేశంలో యువతను డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపడే యత్నం చేయాలి. డ్రగ్స్ రవాణాపై మరింత కఠనంగా వ్యవహరిస్తే తప్ప ఇది సాధ్యం కాదు.

# గాండీవం జారిన వేళ...
# మనసుతో మహావీరుడి అంతర్యుద్ధం!

**కురుక్షేత్ర రణభూమి కాలం చెరిగిపోని ఒక మహాద్భుత దృశ్యకావ్యం! ద్వాపర యుగపు చీకటి తెరలు మెల్లమెల్లగా తొలగిపోతున్నాయి. ఉదయ భానుడి తొలి కిరణాలు రణరంగాన్ని ముద్దాడుతున్న ఆ పవిత్ర వేళ నభూతో నభవిష్యతి అన్న చందంగా లక్షలాది మంది యోధులు యుద్ధానికి సన్నద్ధమై నిలిచారు. శంఖారావాలు మిన్నంటుతున్నాయి. పాండవ సేనకు అగ్రభాగాన, గాండీవాన్ని చేతపట్టుకుని, శ్వేత అశ్వాలు పూల్చిన దివ్య రథంపై నిలిచాడు అర్జునుడు.**

అతడు సామాన్యుడు కాదు.ముల్లోకాలను గడగడలాడించిన మహావీరుడు, దేవేంద్రుని కుమారుడు, ద్రోణాచార్యుని ప్రియశిష్యుడు. కానీ, అదేం విచిత్రం? అంతటి వీరుడు అకస్మాత్తుగా తన ధనుస్సును కింద పడవేశాడు. చేతులు వణకగా రథంలో కూలబడ్డాడు. కళ్ళు అశ్రువులతో నిండాయి, మనసు నిశ్చేష్టమైపోయింది.మానవ ఇతిహాసంలోనే అత్యంత ఉత్కంఠభరితమైన, తీవ్రంగా చర్చనీయమైన క్షణమిది. ఒక మహా యుద్ధానికి సర్వం సిద్ధమైన వేళ, కథానాయకుడు ఇలా చేతులెత్తేయడం వెనుక ఉన్న రహస్యమేమిటి? అర్జునుడు ఆ సందర్భంలో పడిన అంతర్మథనం కేవలం ఒక యోధుని మానసిక బలహీనత మాత్రమేనా? లేక అది ఒక మహాత్ముని అంతరాత్మలో పొంగిపొర్లిన కరుణా ధర్మమా? ఈ ప్రశ్న కేవలం ఆనాటిది కాదు. నేటికీ మన నిత్య జీవితాల్లో, మనం తీసుకునే కఠినమైన విధినిర్ణయాల్లో, మన మనసును తొలిచే నైతిక సంఘర్షణలలో ఒక సజీవ ప్రతిధ్వనిగా వినిపిస్తూనే ఉంది.భగవద్గీత అనే మహోన్నత తాత్విక గ్రంథానికి పునాది పడింది ఇక్కడే. యుద్ధం ప్రారంభం కావడానికి కొద్ది క్షణాల ముందు, అర్జునుడు తన రథసారథి అయిన శ్రీకృష్ణుని చూసి, రథాన్ని రెండు సేనల మధ్యకు తీసుకెళ్ళమని కోరాడు. శత్రు పక్షంలో ఉన్న వీరులను ఒక్కసారి కళ్లారా చూడాలన్నది అతని ఆకాంక్ష. కానీ, రథం మధ్యలో ఆగిన తర్వాత అక్కడ అతను చూసిన దృశ్యం అతని గుండెను పిండేసింది. ఎదురుగా నిలిచింది ఎవరో అపరిచితులు కారు.చిన్నతనం నుండి తనను గుండెల్లో పెట్టుకుని పెంచిన పితామహుడు భీష్ముడు, విలువిద్యలో ఓనమాలు నేర్పిన గురువు ద్రోణాచార్యుడు, ప్రాణసమానులైన బంధువులు, మేనమామలు, పుత్రమిత్రులు! వారంతా ఆయుధాలు పట్టుకుని తనతో తలపడటానికి సిద్ధంగా ఉన్నారు.



ఆ రక్తం పంచుకు పుట్టిన బంధుగణాన్ని చూసి అర్జునుడు కదిలిపోయాడు. అతని నోటి నుండి వెలువడిన మాటలు, కళ్ల నుండి కారిన కన్నీళ్లు, లోపల రేగిన తీవ్రమైన ప్రశ్నలు ఇవన్నీ అతనిలోని అపారమైన మానవత్వానికి అద్దం పట్టాయి. కృష్ణా! ఈ తాత్కాలిక రాజ్యం కోసం, ఈ భోగభాగ్యాల కోసం నా గురువులను, పెద్దలను చంపడం నా వల్ల కాదు. వారి రక్తంతో తడిసిన సింహాసనంపై కూర్చోవడం కంటే అడవులకు వెళ్లి భిక్షాటన చేయడం మేలు అని అర్జునుడు వాపోయాడు. ఈ మాటలు విన్నప్పుడు, ఏ సగటు మానవుడికైనా కలిగే మొదటి భావన ఇది నిజమైన కరుణ కదా! ఇందులో తప్పేముంది? ఇది నైతిక బాధ్యత కాదా? అనిపిస్తుంది. కానీ, జగద్గురువైన శ్రీకృష్ణుడు అర్జునుని ఈ భావోద్వేగాన్ని క్లీబత్వం అనగా పౌరుషహీనత, పిరికితనం అని కొట్టిపారేశాడు. దానిని అనుసరించవద్దని గట్టిగా హెచ్చరించాడు. ఇక్కడే అసలు తత్వవిచారం, ఒక అద్భుతమైన వైరుధ్యం తలెత్తుతుంది.అర్జునుని మనోవేదనను అంత తేలికగా బలహీనత అని ముద్ర వేసి తోసిపుచ్చడం అన్యాయం అవుతుంది. యుద్ధ రంగంలో నిలబడి కూడా, ఎదుటి పక్షంలో ఉన్న వారి ప్రాణాల గురించి, ఒకే రక్తానికి చెందిన వారిపై పోరాటం గురించి అతను వెనకడుగు వేయడం మానవ హృదయంలోని అత్యుత్తమ లక్షణమైన కరుణకు నిదర్శనం. బుద్ధుడు కరుణను జీవన మూలధర్మంగా భావించి ప్రపంచాన్ని జయించాడు. అహింస అనే ఆయుధంతో మహాత్మా గాంధీ స్వాతంత్ర్యాన్ని సాధించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఆధ్యాత్మిక సంప్రదాయాలు కరుణను అత్యున్నత సద్గుణంగా కొనియాడాయి. మరి అర్జునుడు చేసింది తప్పెలా అవుతుంది?అర్జునుడు యుద్ధభూమిలో చూసింది కేవలం శత్రువులను కాదు. తన ప్రాణాధికమైన బంధుగణాన్ని. అతని కళ్ళ ముందు మరణించబోయే శరీరాలలో అతను తన సొంత హృదయాన్ని చూసుకున్నాడు. ఇది కేవలం సాహసహీనత అని చెబితే అది అతని వ్యక్తిత్వానికి చేసే అవమానమే అవుతుంది. అంతేకాక, యుద్ధానంతరం కలిగే భయంకరమైన పరిణామాల గురించి అర్జునుడు ఎంతో లోతుగా ఆలోచించాడు. కుల నాశనం, స్త్రీల రక్షణ కరువైపోవడం, సమాజంలో అధర్మం పెరిగిపోవడం, వంశాలు అంతరించిపోవడం ఈ ఆలోచనలు ఒక సాధారణ విలుకాని మనసులో కాదు, ఒక గొప్ప దార్శనికుని, సమాజ శ్రేయస్సు కోరే నాయకుడి మనసులో మాత్రమే పుడతాయి. ఒక్కసారి గుండె మీద చేయి వేసుకుని ఆలోచించండి భీకరమైన యుద్ధరంగంలో నిలబడి, గెలుపు తెచ్చే లాభాల కంటే, యుద్ధం వల్ల కలిగే నష్టాన్ని ప్రశ్నించే ధైర్యం ఉన్నవాడు నిజంగా పిరికివాడు ఎలా అవుతాడు?అయితే, నాణేనికి రెండో వైపు చూపే శ్రీకృష్ణుని దార్శనికతతో పరిశీలించినప్పుడు, అర్జునుని వైఖరిలోని అసలు లోపం బయటపడుతుంది. కృష్ణుడు దీనిని మోహం అన్నాడు. మోహం అంటే స్వల్పదృష్టి, తాత్కాలిక భావోద్వేగాలకు దాసోహమనడం, అంతర్లీనంగా ఉన్న పరమ సత్యాన్ని చూడలేకపోవడం.అర్జునుని కరుణ నిజమైనదే కావచ్చు, కానీ ఆ కరుణ సరైన వ్యక్తులపై చూపిస్తున్నాడా? సరైన కారణానికి అంకితమైందా? దుర్యోధనుడు పాండవుల హక్కులను హరించాడు, నిండు సభలో ద్రౌపదిని అవమానించాడు, శాంతి ప్రవచనాలన్నింటినీ కాలరాశాడు. సమాజానికి క్యాన్సర్ లాంటి అటువంటి అధర్మాన్ని ఆపడానికి యుద్ధం ఒక్కటే మార్గమైనప్పుడు, ఆ యుద్ధం చేయడానికి వెనుకాడటం ధర్మసంరక్షణ కాదు, ముమ్మాటికీ ధర్మ విస్మరణే అవుతుంది.ఇక్కడ శ్రీకృష్ణుడు చెప్పిన మాటలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తాయి.ఆత్మ అమరమైనది. శరీరం నశించినా, ఆత్మ నశించదు. అందువల్ల ఈ శారీరక బంధాల కోసం శోకించాల్సిన అవసరం లేదు. అర్జునుడు కేవలం భౌతిక శరీరాలను చూసి చలించిపోయాడు కానీ, విశ్వజనీనమైన ఆత్మ సత్యాన్ని విస్మరించాడు. ఇది తాత్విక బలహీనత. ఇంకా లోతుగా ఆలోచిస్తే, క్షత్రియ ధర్మం ప్రకారం అర్జునుడు ఒక యోధుడు, సమాజాన్ని కాపాడాల్సిన ధర్మ రక్షకుడు. అతని తక్షణ కర్తవ్యం అన్యాయాన్ని ఎదిరించి యుద్ధం చేయడం. ఆ పవిత్ర కర్తవ్యాన్ని విస్మరించి, వ్యక్తిగత అనుబంధాల పేరిట యుద్ధభూమి వదిలిపెడితే, అది లోకానికి పెద్ద కీడు చేస్తుంది. కర్తవ్య విమోహనం ఇది బలహీనత యొక్క అతి సూక్ష్మమైన రూపం.భగవద్గీత ఈ రెండు భిన్న ధృవాల మధ్య ఒక అద్భుతమైన సమన్వయాన్ని సాధించింది. శ్రీకృష్ణుడు అర్జునునిలోని కరుణను పూర్తిగా తుడిచిపెట్టలేదు బదులుగా ఆ కరుణకు ఒక విశాలమైన, ఉన్నతమైన తాత్విక చట్రాన్ని అందించాడు.

అక్కడే ఉద్భవించాయి నిష్కామ కర్మ,స్థితప్రజ్ఞత అనే అమోఘమైన సిద్ధాంతాలు. ఫలితాన్ని ఆశించకుండా కేవలం కర్తవ్యాన్ని నిర్వహించడమే నిష్కామ కర్మ. సుఖదుఃఖాలకు, జయాపజయాలకు చలించకుండా మనసును సమానంగా ఉంచడమే స్థితప్రజ్ఞత. ఈ సూత్రాలు అర్జునుని హృదయంలోని కరుణను తగ్గించలేదు, కానీ ఆ కరుణ అంధకార బంధుమోహంలో చిక్కుకుపోకుండా, విశ్వకల్యాణం అనే ఉన్నత ధర్మంలో వ్యక్తమయ్యేలా మలిచాయి. అంటే యుద్ధం చేయడం అంటే కరుణ లేని రక్కసి పని కాదు, ధర్మాన్ని నిలబెట్టడం కోసం, అన్యాయాన్ని సమూలంగా నిర్మూలించడం కోసం, లోకహితం కోసం ఆ కరుణతోనే కత్తి పట్టడం గొప్ప రాజధర్మం అవుతుంది.ఈ కురుక్షేత్ర మహాసంగ్రామం ఎప్పుడో వేల సంవత్సరాల క్రితం జరిగిన ఒక పురాణ కథ మాత్రమే కాదు. ఇది ప్రతి మానవుని అంతరంగంలో ప్రతిరోజూ, ప్రతిక్షణం జరిగే ఒక అంతర్యుద్ధానికి సజీవ ప్రతీక.ఈ రోజు మన కళ్ల ముందు ఒక అన్యాయం జరుగుతున్నప్పుడు, అది మనకు అత్యంత ప్రియమైన వ్యక్తి చేసినా సరే, మనం వ్యతిరేకించగలమా? మన కుటుంబ ప్రయోజనాల కోసం, సమాజ న్యాయాన్ని పణంగా పెడుతున్నామా? మన వ్యక్తిగత బాధలు, సెంటిమెంట్లు మనల్ని బాధ్యతల నుండి పారిపోయేలా చేస్తున్నాయా? ఇవన్నీ నేటి ఆధునిక మానవుడిని వేధించే అర్జున ప్రశ్నలే!నేటి ప్రజాస్వామ్య సమాజంలో, ఒక న్యాయమూర్తి తన సొంత మిత్రుడికో, బంధువుడికో శిక్ష విధించవలసి వచ్చినప్పుడు, ఒక సైనికుడు దేశ సరిహద్దుల్లో శత్రువులతో పోరాడుతున్నప్పుడు, ఒక నాయకుడు దేశ భవిష్యత్తు కోసం కఠినమైన, చేదైన నిర్ణయాలు తీసుకోవలసి వచ్చినప్పుడు ఆ ప్రతి సంక్షోభ క్షణంలోనూ గీతాచార్యుని సందేశం వర్తిస్తుంది. మనలో కరుణ ఉండాలి, కానీ ఆ కరుణ మన కళ్లకు గంతలు కట్టి ధర్మమార్గం నుండి దూరం చేయకూడదు. బలహీనత అనేది కేవలం శారీరకమైనది కాదు మానసిక స్పష్టత లేకపోవడమే, సమయానికి సరైన ధర్మ నిర్ణయం తీసుకోలేకపోవడమే నిజమైన బలహీనత.సమీక్షించి చూస్తే, అర్జునుని ఆనాటి వెనుకడుగు అది కరుణా అంతరంగమే, అదే సమయంలో అజ్ఞానంతో కూడిన బలహీనతే. ఈ రెండు పరస్పర విరుద్ధ భావాలు ఒకే మానవ హృదయంలో సహజీవనం చేస్తాయి. శ్రీకృష్ణుని దివ్య జ్ఞానోపదేశం ఆ రెండింటి మధ్య ఉన్న సన్నని గీతను వేరు చేసి, కరుణను ధర్మానికి అనుసంధానించింది.అర్జునుని గొప్పతనం ఎక్కడుందంటే అతను దేవుడిలా సర్వజ్ఞుడు కాదు, సగటు మనిషిలా ప్రశ్నించాడు, సందేహపడ్డాడు, తీవ్రంగా చలించిపోయాడు. కానీ పరమాత్ముని బోధనతో జ్ఞానం పొంది, ఆ సంశయాలన్నింటినీ అధిగమించి, ధర్మానికి అనుగుణంగా తన బాధ్యతను నెరవేర్చాడు. అదే అతన్ని యుగపురుషుడిగా, మహావీరుడిగా నిలబెట్టింది. మన జీవితాల్లో మనమూ ఎప్పుడో ఒకప్పుడు ఇలాంటి కర్మక్షేత్రంలో నిలబడతాం. ఆ సమయంలో గుండెలోని కరుణను చంపుకోవద్దు కానీ ఆ కరుణను ధర్మాచరణలో సమాజ హితం కోసం వినియోగించు. భావోద్వేగాలకు బానిసవవద్దు కానీ వాటిని వివేకంతో అర్థం చేసుకో. అప్పుడే మనలో ఉన్న అర్జునుడు, గీతను ఆచరించిన విజయుడు అవుతాడు.

# ఏటేటా పెరుగుతున్న పర్యావరణ విధ్వంసం!

ఏటా పర్యావారణ వాతావరణంలో మార్పులు రావడం లేదు. ప్రపంచ పర్యావరణ మొక్కలు నాటడం, ఫోటలకు పోజులు ఇవ్వడం, సైకిల్ తొక్కడం వంటివన్నీ చేస్తున్న పాలకులు చిత్తశుద్ధితో పర్యవారణ పరిరక్షణ చర్యలకు పూనుకోవడం లేదు. పర్యావరణ విధ్వంసాన్ని ఆపేందుకు ఉపక్రమిచకపోవడం వల్ల ఎల్‌నినో లాంటి సమస్యలు ఉత్పాతంలా వచ్చి పడుతున్నాయి. ఈ యేడు కూడా నైరుతి ఆలస్యంగా ప్రవేశించింది. ఇంకా ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఒకప్పుడు జూన్ మాసం వచ్చే వరకు జోరు వర్షాలు పడేవి. కానీ ఆ పరిస్థితి ఇప్పుడు ఎక్కడా కానరావడం లేదు. పెరుగుతన్న జనాభే పర్యావరణ విధ్వంసానికి మొదటి చేటుగా గుర్తిచాలి. పెరిగన జనాభా తమ అవసరాల కోసం పర్యవరణ విధ్వంసానికి పాల్పడుతోంది. దీనికి పాలకులే బాధ్యత వహించాలి. ఊరూరా చెరువులను మింగేస్తున్నారు. ఇసుకను,మట్టిని తోడస్తున్నారు. చెట్లను ఎడాపెడా నరికేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. కొండలను ఆనవాళ్లు లేకుండా చేసేస్తున్నారు. నదీ, సముద్ర జలాలను కలుషితం చేస్తున్నారు. నాలాలను ఆక్రమిస్తున్నారు. ఇవన్నీ కూడా పర్యావరణ విధ్వంసానికి పరాకాష్ఠగా చూడాలి. పర్యావరణం అంటే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్నది ప్రకృతి అని అర్థం చేసుకోలేక పోతున్నాం. అడవుల విధ్వంసం వల్ల చిరుతలు, పెద్దపులుల జానావాసాల్లోకి వచ్చి పడుతున్నాయి. పంచభూతాలను రక్షించుకోవడం అన్నది మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం. మన చుట్టూ ఉన్న బాహ్య పర్యావరణం, రెండవది అంతర్గత పర్యావరణం. ఈ రెండింటినీ కూడా భగవంతుడే సృష్టించాడు. ఈ రెండింటి మధ్య సంబంధం ఉంది. దానిని మనం అర్థం చేసుకోవడం లేదు. పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక, రసాయనిక, జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయి. దీనివల్ల ప్రతీ చోట వీటి సాంద్రత పెరిగి, పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తోంది. అందుకే  నేడు ఈ పర్యావరణానికి నష్టం వాటిల్లుతోంది, దీనికి కారణం కాలుష్యం. హోలీ, దీపావళి, శరత్ పూర్ణిమ, వైశాఖి, మకర సంక్రాంతి, జన్మాష్టమి,రామ నవమి వంటి పర్వదినాలు ఆయా ఋతువులను అనుసరించి ప్రకృతి గొప్పతనాన్ని, సౌందర్యాన్ని మనకు తెలియ చేస్తున్నాయి. భారతీయ మహర్షులు యావత్ ప్రకృతిని, ప్రాకృతిక శక్తులను దైవ స్వరూపాలుగా ఆరాధించారు. సౌరశక్తిని సూర్యదేవునిగా కొలిచారు. భారతీయ సంస్కృతిలో జలాన్ని కూడా దేవీ స్వరూపం గా భావించారు. నదులను జీవనదాయిని అయిన మాతలుగా భావించారు. అందుచేతనే ప్రాచీన సంస్కృతి నదీ తీరాల వెంబడి ఉద్భవించి ముందుకు కొనసాగింది. భారతీయ సంస్కృతిలో అరటి, రావి, మర్రి, తులసి, మామిడి మొదలైన చెట్లను పూజిస్తారు. వీటిని రక్షించుకోవడం కోసమే వీటిని పూజించేవారు.




# సింపుల్ ఎనర్జీ నుంచి నయా స్కూటర్

**ప్రారంభ ధర రూ.1.09 లక్షలు**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: ప్రముఖ ఈవీల తయారీ సంస్థ సింపుల్ ఎనర్జీ.. దేశీయ మార్కెట్లోకి సరికొత్త స్కూటర్‌ను పరిచయం చేసింది. మాస్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకొని విడుదల చేసిన సింపుల్ వేవ్ ప్రారంభ ధర రూ.1.09 లక్షలుగా నిర్ణయించింది. నాలుగు రకాల్లో లభించనున్న ఈస్కూటర్ ఈ నెల చివరి నుంచి డెలివరీ చేయనున్నట్టు పేర్కొంది. దీంట్లో 5కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 243 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. అలాగే 2.2 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ 110 కిలోమీటర్లు, 2.7 కిలోవాట్ల బ్యాటరీ 132 కిలోమీటర్లు, 3.7 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ 171 కిలోమీటర్ల వరకు ప్రయాణించనున్నట్టు పేర్కొంది. రెండు గంటల్లో 80 శాతం వరకు బ్యాటరీ రీచార్జికానున్న ఈ స్కూటర్.. గంటకు 90 కిలోమీటర్ల వరకు వేగంతో దూసుకుపోనున్నది.

# సెప్టెంబర్ 12న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం.. కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్

జీఎస్టీ కౌన్సిల్ 57వ సమావేశం సెప్టెంబర్ 12న న్యూఢిల్లీలో జరగనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నారు. పెద్ద వ్యాపారాలకు జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం, జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దు విధానాన్ని ఆటోమేట్ చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి ఒక రోజు ముందు.. అంటే సెప్టెంబర్ 11న అధికారుల సమావేశం జరగనుంది. ఈ మేరకు కౌన్సిల్ సెక్రటేరియట్ కార్యాలయ మెమోరాండం జారీ చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉన్న జీఎస్టీ కౌన్సిల్.. ఏడాది విరామం తర్వాత సమావేశం కానుంది. జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం 2025 సెప్టెంబర్ 3, 4 తేదీల్లో జరిగింది. ఆ సమావేశంలో వస్తు సేవల పన్ను (+ూ) రేట్లు, శ్లాబ్‌లలో భారీ మార్పులకు కేంద్రం, రాష్ట్రాలు నిర్ణయం తీసుకున్నాయి. 2025 సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ రెండు ప్రధాన శ్లాబ్‌లుగా 5 శాతం, 18 శాతంగా మారింది. అత్యంత విలాసవంతమైన వస్తువులు, పాపపు వస్తువులకు (ాఖఅ +శీశీసం) మాత్రమే 40 శాతం అత్యధిక రేటును నిర్ణయించారు. అంతకుముందు 2017 జూలై 1 నుంచి అమల్లో ఉన్న 5, 12, 18, 28 శాతం నాలుగు శ్లాబ్‌ల స్థానంలో ఈ కొత్త విధానం తీసుకొచ్చారు.

**రిజిస్ట్రేషన్ సులభతరం?**

సెప్టెంబర్ 12న జరగనున్న 57వ సమావేశంలో నెలకు రూ.2.5 లక్షలకు పైగా పన్ను క్రెడిట్‌ను బదిలీ చేసే వ్యాపారాల జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసే అంశాన్ని కౌన్సిల్ పరిశీలించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకు రూ.2.5 లక్షలకు పైగా పన్ను క్రెడిట్‌ను బదిలీ చేసే పెద్ద వ్యాపారాలకు జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఇచ్చే విధానంలో కేంద్ర జీఎస్టీ విభాగాలు, వివిధ రాష్ట్రాల విభాగాల మధ్య ఏకరూపత లేదు. దీంతో పన్ను చెల్లింపుదారుల్లో అనిశ్చితి ఏర్పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళీకరించే ప్రతిపాదనను కౌన్సిల్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దు ప్రక్రియలో ఆటోమేషన్‌తో పాటు ఇతర మార్పులపైనా సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ రద్దు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా మార్చేందుకు కొత్త విధానాలను పరిశీలించనున్నట్లు సమాచారం. చిన్న, తక్కువ రిస్క్ ఉన్న వ్యాపారాల కోసం సరళీకృత జీఎస్టీ రిజిస్ట్రేషన్ విధానాన్ని 2025 సెప్టెంబర్‌లో జరిగిన 56వ కౌన్సిల్ సమావేశంలోనే ఆమోదించారు. ఈ విధానం నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. జీఎస్టీ వ్యవస్థ డేటా విశ్లేషణ ఆధారంగా గుర్తించిన చిన్న, తక్కువ రిస్క్ వ్యాపారాలు లేదా తమ నెలవారీ అవుట్‌పుట్ పన్ను బాధ్యత రూ.2.5 లక్షలకు మించదని స్వీయ అంచనా వేసుకున్న వ్యాపారాలు ఈ సరళీకృత విధానాన్ని ఎంచుకోవచ్చు. ఇందులో జ+ూ, ూ+ూ/ఖ+ూ, ×+ూ అన్నీ కలిపి పన్ను బాధ్యతను లెక్కిస్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 1.68 కోట్ల వ్యాపారాలు జీఎస్టీ కింద రిజిస్టర్ అయి ఉన్నాయి.


# హ్యుందాయ్ దూకుడు

**కొత్త ఎస్‌యూవీలు, ఉత్పత్తి సామర్థ్యం పెంచుకోనున్న సంస్థ**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: కొరియాకు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటర్ దూకుడు పెంచింది. దేశీయ మార్కెట్లో రెండో స్థానం దక్కించుకోవాలని చూస్తున్న సంస్థ అందుకుతగ్గట్టుగానే తన ప్రణాళికను వేగవంతం చేసింది. రెండు కొత్త ఎస్‌యూవీలను విడుదల చేయడంతోపాటు ఈవీ మాడల్‌ను తీసుకురానున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో తరుణ్ గార్గ్ వెల్లడించారు. దీంతోపాటు దేశీయంగా వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకోబోతున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రస్తుత పండుగ సీజన్‌లోన నూతన మధ్యస్థాయి ఎస్‌యూవీ మాడల్‌తోపాటు ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ మాడల్‌ను కూడా దేశీయ మార్కెట్లోకి తీసుకోస్తున్నట్టు ఆటోమోటివ్ కంపొనెంట్ మానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఏసీఎంఏ) వార్షిక సమావేశంలో ఆయన చెప్పారు.




# లాభాల్లో దూసుకెళ్తున్న స్టాక్ మార్కెట్‌లు..!



దేశీయ స్టాక్ మార్కెట్‌ల మీథీతీఎవీం) లో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో సూచీలు లాభాల్లో దూసుకెళ్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడంతో మదుపర్ల లో కొనుగోళ్లపై ఆసక్తి కనిపించింది. ఉదయం 11 గంటల సమయానికి నిఫ్టీ (Nifty) 100కి పైగా పాయింట్లు లాభపడి 24 వేల మార్కును దాటి 24,020 వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్ (ూవఅంవఞ) 300కు పైగా పాయింట్లు పుంజుకుని 76,870 వద్ద కొనసాగుతోంది. గత సెషన్‌లో అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియడం కూడా దేశీయ మార్కెట్లకు సానుకూలంగా మారింది. ఎస్ అండ్ పీ 500 సూచీ 0.46 శాతం, నాస్‌డాక్ సూచీ 0.45 శాతం చొప్పున లాభపడ్డాయి. అమెరికా ప్రైవేట్ రంగ ఉద్యోగాల గణాంకాలు బలహీనంగా ఉండటంతో వడ్డీ రేట్ల పెంపుపై అంచనాల్లో మార్పులు చోటుచేసుకున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు ఇంకా అధిక స్థాయిలోనే కొనసాగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 95.2 డాలర్ల వద్ద ఉంది. పశ్చిమాసియా పరిణామాల నేపథ్యంలో చమురు సరఫరాలపై ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ, ఉదయం ధరల్లో స్వల్ప స్థిరత్వం కనిపించింది. మరోవైపు అమెరికా డాలర్ సూచీ 99.48 వద్ద కొనసాగుతోంది. యూఎస్ 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ ఈల్డ్ 4.7 శాతానికి చేరడం కూడా ప్రపంచ మార్కెట్లకు కీలక అంశంగా మారింది. బాండ్ ఈల్డ్‌లు, డాలర్ కదలికలు, చమురు ధరలు, అమెరికా వడ్డీ రేట్లపై అంచనాలు వంటి అంశాలను దేశీయ మదుపరులు నిశితంగా గమనిస్తున్నారు. బుధవారం దేశీయ సూచీలు నష్టాల్లో ముగిసిన నేపథ్యంలో గురువారం ఉదయం కొనుగోళ్లు పుంజుకోవడం మార్కెట్లకు కొంత ఊరటనిచ్చింది. బుధవారం నిఫ్టీ 141.35 పాయింట్లు నష్టపోయి 23,914.45 వద్ద ముగిసింది. తాజా సెషన్‌లో ఆ స్థాయి నుంచి సూచీ తిరిగి 24,000 మార్కును అధిగమించడం గమనార్హం. అమెరికా మార్కెట్లలో సానుకూల ముగింపు, ఆసియా మార్కెట్లలో మెరుగైన పరిస్థితులు, మదుపరుల కొనుగోళ్ల కారణంగా దేశీయ సూచీల్లో ఉదయం లాభాలు కనిపిస్తున్నాయి. అయితే చమురు ధరలు, ప్రపంచ బాండ్ ఈల్డ్‌లు, పశ్చిమాసియా పరిణామాలు మార్కెట్ తదుపరి కదలికలకు కీలకంగా మారే అవకాశం ఉన్నది.



# ఏటీఎం విత్‌డ్రాయల్‌పై భారీ మార్పులు.

దేశంలో ఏటీఎంల సంఖ్య క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో నగదు ఉపసంహరణకు సంబంధించిన ఛార్జీల్లో మార్పులు వచ్చాయి. ఆన్‌లైన్ లావాదేవీలకు ప్రజలు ఎక్కువగా మొగ్గుచూపుతుండగా, కెనరా బ్యాంక్ సెప్టెంబర్ 1 నుంచి ఏటీఎం లావాదేవీలపై కొత్త ఛార్జీలను అమల్లోకి తీసుకొచ్చింది. కెనరా బ్యాంక్ పొదుపు ఖాతాదారులకు ఏటీఎంలో ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలకు కలిపి నెలకు ఉచిత లావాదేవీల పరిమితిని ఐదుకు తగ్గించింది. అయితే సీనియర్ సిటిజన్లకు వర్తించే ఉచిత లావాదేవీల పరిమితిలో ఎలాంటి మార్పు చేయలేదు. ఉచిత పరిమితి దాటిన తర్వాత కెనరా బ్యాంక్ ఏటీఎంలలో నగదు ఉపసంహరణతో పాటు యూపీఐ నగదు ఉపసంహరణకు విధించే ఛార్జీని రూ.20 నుంచి రూ.23కు పెంచింది. ఇతర బ్యాంకుల ఏటీఎంలలో చేసే లావాదేవీలకు కూడా ఛార్జీని రూ.17 నుంచి రూ.23కు పెంచినట్లు సమాచారం. ఆర్థికేతర లావాదేవీలకు మాత్రం ఉచిత పరిమితి దాటిన తర్వాత ప్రతి లావాదేవీకి రూ.5తో పాటు జీఎస్టీ వసూలు చేసే విధానంలో ఎలాంటి మార్పు లేదు. ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోవడంతో ఏటీఎం లావాదేవీ విఫలమైనా కొత్త ఛార్జీలు వర్తించనున్నాయి. మరోవైపు క్లాసిక్, స్టాండర్డ్, ప్లాటినం, బిజినెస్, సెలెక్ట్, వరల్డ్ కార్డులకు ఉచిత లావాదేవీల పరిమితి దాటిన తర్వాత గ్రీన్ పిన్ రీజెనరేషన్ ఫీజును కెనరా బ్యాంక్ రూ.23 నుంచి రూ.5కు తగ్గించింది. దీంతో ఏటీఎం వినియోగించే కస్టమర్లు కొత్త ఛార్జీలను గమనించాల్సిన అవసరం ఉంది.



# ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్లు 127 బిలియన్ డాలర్లు: ఆర్బీఐ

ముంబై, సెప్టెంబర్ 2: దాదాపు గడిచిన 3 నెలల్లో దేశంలోకి 127 బిలియన్ డాలర్ల ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (బ్యాంక్) లేదా ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్లు వచ్చాయి. ఈ మేరకు బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. పశ్చిమాసియా సంక్షోభం, అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ముడి చమురు ధరలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మందగమనం దృష్ట్యా కరిగిపోతున్న భారతీయ ఫారెక్స్ రిజర్వులను పెంచడానికి జూన్ 8న ప్రత్యేకంగా ఎఫ్‌సీఎన్ఆర్(బీ) స్వాప్ విండో, డిపాజిట్ స్కీమ్‌ను ఆర్బీఐ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇది గత నెల 31న ముగిసింది. దీంతో జూన్ 8 నుంచి ఆగస్టు 31 వరకు మొత్తం 127.226 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్లు వచ్చినట్టు తేలింది. ఓవర్‌సీస్ ఫారిన్-కరెన్సీ బారోయింగ్స్ (ఓఎఫ్‌సీబీ), ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ (ఈసీబీ)తో కలిపితే 136.377 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కాగా, ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్లు ఫిక్స్‌డ్-టర్మ్ డిపాజిట్లు. విదేశీ కరెన్సీల్లో ఉంటాయి. డిపాజిట్ చేసినవారికి అదే కరెన్సీల్లో అసలు, వడ్డీలను చెల్లిస్తారు. ఈ డిపాజిటర్లకు డైరెక్ట్ రూపీ ఎక్స్ఛేంజ్-రేటు రిస్క్ నుంచి రక్షణ ఉంటుంది. దేశీయ బ్యాంకుల్లోకి ప్రవాస భారతీయుల విదేశీ కరెన్సీ నిధులను ఆకర్షించడానికి ప్రత్యేకంగా ఈ వెసులుబాటును కల్పించారు. అయితే విశేష ఆదరణ లభించడంతో నెల రోజుల ముందుగానే ముగించేశారు. నిజానికి ఈ నెల 30దాకా ఈ స్కీమ్ ఉండాల్సింది. రూపీ ఎక్స్ఛేంజ్ రిస్క్ లేకపోవడంతో ఈ డాలర్ల సమీకరణ భవిష్యత్తులో ఖజానాపై భారాన్ని పెంచుతున్నది మరి.

# రెండు నెలల గరిష్టానికి రూపీ వాల్యూ.

రూపాయి చరిత్ర (Rupee History) లో సెప్టెంబర్ 3 ను శుభదినంగా చెప్పవచ్చు. ఎందుకంటే ఇండియన్ రూపీ ఇవాళ భారీ లాభాలను నమోదు చేసింది. అంతర్జాతీయ పరిణామాలు, దేశీయంగా రిజర్వ్ బ్యాంక్ చర్యల కారణంగా రూపాయి విలువ రెండు నెలల గరిష్ట స్థాయికి చేరింది. అమెరికన్ డాలర్ తో పోలిస్తే రూపాయి ఏకంగా 67 పైసలు బలపడి సరిగ్గా 94.30 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. అంతకుముందు ముగింపు స్థాయి 94.97 తో పోలిస్తే జూన్ తర్వాత ఇదే అత్యధిక ఒకేరోజు లాభంగా నిలిచింది. విదేశీ మారకద్రవ్య నిల్వల రూపంలో వచ్చిన డాలర్ల ప్రవాహం ఈ రికవరీకి కారణంగా చెప్పవచ్చు. ఈ ఊహించని పరిణామానికి ప్రధాన కారణం విదేశీ కరెన్సీ నాన్-రెసిడెంట్ బ్యాంక్ డిపాజిట్ల ద్వారా భారీగా వచ్చిన నిధులే. మార్కెట్ వర్గాల అంచనా కేవలం 90 బిలియన్ డాలర్లుగా మాత్రమే ఉండగా.. వాస్తవానికి ఏకంగా 127 బిలియన్ డాలర్లకు పైగా నిధులు తరలివచ్చినట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. దీనికి ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్, ఇతర విదేశీ కరెన్సీ రుణాలను కలుపుకుంటే మొత్తం ఇన్‌ఫ్లోలు 136 బిలియన్ డాలర్లకు చేరాయి. మార్కెట్ వర్గాలు సుమారు 100 బిలియన్ డాలర్లను మాత్రమే అంచనా వేయగా వాస్తవ లెక్కలతో ట్రేడర్స్ షాక్ అవుతున్నారు. సెంట్రల్ బ్యాంక్ వ్యూహాలు, డాలర్ల అమ్మకం వంటి చర్యలు రూపాయి బలాన్ని మరింత పెంచాయి. కరెన్సీ మార్కెట్లో ఆర్‌బీఐకి ఇప్పుడు విపరీతమైన వెసులుబాటు లభించిందని, రూపాయి అత్యధిక హెచ్చుతగ్గులకు లోనుకాకుండా రక్షించుకునే శక్తి వచ్చిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. షిన్హాన్ బ్యాంక్ ట్రెజరీ హెడ్ కునాల్ సోధాని మాట్లాడుతూ.. ప్రస్తుతం రూపాయి మారకం విలువ రూ.94.10 నుంచి రూ.95.50 మధ్య కదలాడే అవకాశం ఉందని, రూ.94.10 స్థాయిని దాటితే భవిష్యత్తులో రూ.93.50 స్థాయిని తాకే అవకాశం ఉందని చెప్పారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 95 డాలర్ల వద్ద కొనసాగుతుండటం, గ్లోబల్ బాండ్ ఈల్డ్స్ పెరుగుతుండటం రూపాయికి ఇంకా సవాళ్లుగానే మిగిలి ఉన్నాయి. మరోవైపు ఆసియా కరెన్సీలు బలపడటం, డాలర్ ఇండెక్స్ 99.50 కి పడిపోవడం రూపాయికి సానుకూలాంశాలుగా మారాయి. మొత్తానికి విదేశీ నిధుల తాకిడితో రూపాయి పతనావస్థ నుంచి బయటపడి కోలుకోవడం భారత ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే పరిణామంగా మారిందని నిపుణులు చెబుతున్నారు.



నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక




# పనిపాటా లేనివాళ్లకే ఓటీటీలు..

సీనియర్ నటుడు శివాజీ పేరు ఇటీవలి కాలంలో వివాదాల్లో ఎక్కువగా వినిపిస్తోంది. మనసులో ఉన్నది ఉన్నట్లు ముఖం మీద కొట్టినట్లు మాట్లాడటం శివాజీ స్టైల్. ఈ విషయంలో ఎవరు ఏమనుకున్నా ఆయన వెనక్కి తగ్గరు. ఆ ముక్కుసూటితనమే వివాదాలకు కారణమవుతోంది. గతేడాది చివరిలో దండోరా సినిమా ఈవెంట్‌లో మహిళల వస్త్రధారణ గురించి శివాజీ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు తోడు ఏకంగా మహిళా కమీషన్ వరకు విషయం వెళ్లింది. ఆ తర్వాత ఈ వివాదం నెమ్మదిగా సద్దుమణిగింది. తాజాగా ఓటీటీలపై శివాజీ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ వివరాల్లోకి వెళితే.. భారతదేశాన్ని కరోనా మహమ్మారి కమ్మేసినప్పుడు అందుబాటులోకి వచ్చిన ఓటీటీలు దేశంలోని వినోద రంగంపై పెను ప్రభావాన్ని చూపించాయి. అప్పట్లో థియేటర్‌కు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు వినోదం కోసం ఓటీటీపైనే ఆధారపడ్డారు. ఆ తర్వాత లాక్‌డౌన్ ఎత్తివేసి థియేటర్లు తెరిచినా అటు వైపు వెళ్లడానికి ప్రేక్షకుడు అంతగా ఆసక్తి చూపించలేదు. పెరిగిన టికెట్ ధరలు, తినుబండారాల ధరలు సామాన్యుడికి వణుకు పుట్టించాయి. అంత ఖర్చుపెట్టి సినిమా థియేటర్‌కు వెళ్తే చెత్త కంటెంట్‌తో మేకర్స్ విసుగు తెప్పిస్తున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టే కంటే అతి తక్కువ ఖర్చుతో ఇంట్లోనే కుటుంబ సభ్యులంతా కలిసి చూసేలా ఓటీటీలు వినోదాన్ని అందిస్తుండటంతో ప్రేక్షకుడు ఇటువైపు మొగ్గుచూపుతున్నారు. ఒక్క భాషకు పరిమితం కాకుండా ప్రపంచం నలుమూలలకు చెందిన ఒరిజినల్ కంటెంట్‌ను ఆస్వాదించే అవకాశం కలిగింది. భారతదేశంలో ఓటీటీ మార్కెట్ గిరాకిని గుర్తించిన అనేక బడా కంపెనీలు ఇక్కడి సినిమాలు, వెబ్ సిరీస్‌లు, ఇతర ఒరిజినల్ కంటెంట్‌ను దక్కించుకుని ప్రేక్షకుడిని ఆకట్టుకుంటున్నాయి. నిర్మాతలకు ఓటీటీ రైట్స్ రూపంలో అదనపు లాభాలు రావడంతో వారు కూడా వీటిని ప్రోత్సహించారు. అయితే ఆ తర్వాత ఓటీటీ కంపెనీలు.. సినిమాలు ఎప్పుడు విడుదల చేయాలో డిసైడ్ చేసే స్థాయికి చేరుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి.

# ‘ఆర్‌సీ 17’కి అంతా సిద్ధం?

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన ‘పెద్ది’ చిత్రం రూ. 400 కోట్లకు పైగా వసూళ్లతో అఖండ విజయం సాధించిన జోష్‌లో ఉన్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తదుపరి ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమయ్యారు. ‘రంగస్థలం’ వంటి చారిత్రాత్మక ఇండస్ట్రీ హిట్ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రానున్న ‘=జ17’ ముహూర్తపు వేడుకలను రాబోయే దసరా పండుగ సందర్భంగా నిర్వహించి, నవంబర్ నుంచి మైత్రీ మూవీ మేకర్స్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న రూటెడ్ స్పోర్ట్స్ డ్రామా ‘పెద్ది’ ఇటీవలే బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని అందుకుంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో మెరిసిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎ.ఆర్. రెహమాన్ అందించిన స్వరాలు ప్రాణంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను కొల్లగొట్టి ‘పెద్ది’ చరణ్ కెరీర్లోనే సోలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం అందించిన జోష్‌తో ఉన్న రామ్ చరణ్ తన నెక్ట్స్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో సుకుమార్- రామ్‌చరణ్ కాంబినేషన్లో వచ్చిన ‘రంగస్థలం’ బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో తెలిసిందే. చిట్టిబాబు పాత్రలో రామ్ చరణ్ ఒదిగిపోయిన తీరు, సుకుమార్ అద్భుత దర్శకత్వ ప్రతిభ వెండితెరపై ఒక క్లాసిక్‌గా నిలిచాయి. ఆ ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ ‘=జ17’పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది. అయితే ‘పెద్ది’ షూటింగ్ సమయంలో చరణ్ చేతికి గాయం కావడం, శస్త్రచికిత్స తర్వాత వైద్యుల సలహాతో విశ్రాంతి తీసుకోవడంతో ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఎదురుచూపులకు తెరపడనుంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ వ్యవహారాలన్నీ ముగింపు దశకు చేరుకున్నాయి. రాబోయే దసరా పండుగ శుభదినాన ఈ సినిమా ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అనంతరం నవంబర్ మొదటి వారం నుంచే రెగ్యులర్ షూటింగ్ నిరవధికంగా జరపాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ‘రంగస్థలం’లో చరణ్‌ని గ్రామీణ యువకుడిగా, ‘పుష్ప’లో అల్లు అర్జున్‌ను మాస్ అవతారంలో చూపించిన సుకుమార్.. ‘=జ17’ కోసం పూర్తి భిన్నమైన పంథాను ఎంచుకున్నారు. ఈసారి పూర్తి అర్బన్ బ్యాక్‌డ్రాప్‌లో, సరికొత్త స్టైలిష్ కాన్సెప్ట్‌తో కథను మలిచారు. ఈ పాత్ర స్వభావానికి అనుగుణంగా చరణ్ తన రూపురేఖలను పూర్తిగా మార్చుకోనున్నారు. ‘పెద్ది’ సినిమాలో పవర్‌ఫుల్ ఫిజిక్‌తో కనిపించిన ఆయన, ఈ సినిమా కోసం సుమారు 15 కిలోల వరకు బరువు తగ్గి, ఎంతో స్లిమ్‌గా, క్లాసీగా కనిపించబోతున్నారట. చరణ్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ పవర్‌ఫుల్ మేకోవర్‌గా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో రామ్ చరణ్ సరసన హీరోయిన్‌గా నటించేందుకు నేషనల్ క్రష్ రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లను పరిశీలిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ఒక ట్రేడ్‌మార్క్ కాగా, ఈసారి వేరే ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్‌ను రంగంలోకి దించనున్నట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ‘రంగస్థలం’ లాంటి సంచలన విజయం తర్వాత వస్తున్న ఈ కాంబో మరోసారి ఇండియన్ బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.





# సౌందర్యను తలచుకుని అర్జున్ ఎమోషనల్


తనదైన నటన, యాక్షన్ సీక్వెన్స్‌లతో సౌత్ సినీ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్నారు యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా . సుమారు మూడు దశాబ్దాలకు పైగా తెలుగు, తమిళంలో ఎన్నో చిత్రాల్లో నటించిన ఆయన ఎంతోమందిని తన అభిమానులుగా మార్చుకున్నారు. కేవలం యాక్షన్ చిత్రాలకే పరిమితం కాకుండా ఫ్యామిలీ ఆడియన్స్‌ని మెప్పించే సినిమాలు తీసి అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తూ వస్తున్నారు. ఇటీవలే ‘బ్లాస్ట్’తో మన బాక్సాఫీస్ సత్తా తగ్గలేదని మరోసారి నిరూపించారు. అయితే ఈ ప్రయాణం వెనుక ఆయన పడిన ఎన్నో కష్టాలు, అవమానాలు దాగి ఉన్నాయి. కెరీర్ ఆరంభంలో ఎదురైన ఒడిదుడుకులు, అవకాశాల కోసం చేసిన పోరాటాలు తనను రాటుదేలేలా చేశాయని ఆయన తరచూ గుర్తుచేసుకుంటుంటారు. తాజాగా ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్, పరిశ్రమలోని స్నేహితులు, తన జీవితంలో అత్యంత విషాదకర ఘటన గురించి వివరిస్తూ ఎమోషనల్ అయ్యారు.సినీ రంగంలో స్వార్థం లేని స్నేహితులు దొరకడం ఎంతో అరుదని పేర్కొన్న అర్జున్... జగపతిబాబుతో తనకు ఉన్న సన్నిహిత అనుబంధాన్ని ప్రస్తావించారు. అదే క్రమంలో దివంగత నటి సౌందర్య ని గుర్తుచేసుకుంటూ ఆయన కంటతడి పెట్టించే విషయాలను షేర్ చేసుకున్నారు. అందానికి అందం, అంతకుమించిన అద్భుతమైన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న సౌందర్య.. తనకు కేవలం ఒక కో స్టార్ మాత్రమే కాదని, జీవితంలో లభించిన అత్యుత్తమ స్నేహితురాలని అర్జున్ కొనియాడారు. ‘ఒకరిని కోల్పోతే కలిగే శూన్యం ఎంతటిదో, ‘ఐ మిస్ యూ’ అనే చిన్న మాటకు ఎంతటి బరువైన అర్థం ఉందో సౌందర్య మన మధ్య లేకపోవడంతోనే నాకు తెలిసింది’ అంటూ ఆయన ఎమోషనల్ అయ్యారు. సౌందర్య భౌతికంగా దూరమైన తర్వాతే తన జీవితంలో ఆమె ఎంతటి స్థానాన్ని ఆక్రమించిందో మరింత లోతుగా అర్థమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్జున్, సౌందర్య కలిసి నటించిన సినిమాలు వెండితెరపై ప్రత్యేకమైన ముద్ర వేశాయి. ముఖ్యంగా 1998లో వచ్చిన కుటుంబ కథా చిత్రం ‘శుభవార్త’, 2001లో విడుదలైన భక్తిరస చిత్రం ‘శ్రీ మంజునాథ’లో వీరిద్దరి మధ్య కుదిరిన ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో మెప్పించింది. కేవలం షూటింగ్‌లకే పరిమితం కాకుండా, తెరవెనుక కూడా ఒక ఆప్తురాలిగా సౌందర్య నిలిచారని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలో ఎంత ఎదిగినా ఒదిగి ఉండే సౌందర్య వ్యక్తిత్వం, సహజ సిద్ధమైన నటన, మనుషులతో ఆమె మమేకమయ్యే తీరు ఎప్పటికీ మరువలేనివని అర్జున్ ఎమోషనల్ అయ్యారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా సౌందర్య జ్ఞాపకాలు, ఆమెతో ఉన్న పవిత్రమైన స్నేహం తన గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.



# ఓటీటీలోకి కాంట్రవర్సీ మూవీ

ఇటీవల కొన్ని సినిమాలు విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలు లేదా సంభాషణల విషయంలో కొన్ని సంస్థలు ఈ చిత్రాలను వ్యతిరేకించడంతో అవి థియేటర్లలో విడుదల కావడం లేదు. అలాగే బోల్డ్ కంటెంట్ కారణంగా కూడా కొన్ని సినిమాలు విడుదల కాలేదు. అయితే, ఈ చిత్రాలు ప్రస్తుతం ఓటీటీలో అందుబాటులో ఉన్నాయి. ప్రేక్షకులు కూడా ఈ చిత్రాలను ఓటీటీలో చూసేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. అలా థియేటర్లలో నిషేధానికి గురై ఓటీటీలో సంచలనం సృష్టించిన సినిమా ‘అన్‌ఫ్రీడమ్’. బాలీవుడ్ దర్శకుడు రాజ్ అమిత్ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో ఉగ్రవాదం, మత ఛాందసవాదం, స్వలింగ సంపర్కం, ప్రేమ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి సున్నితమైన అంశాలు ఉన్నాయి. దీంతో 2015లో ఈ చిత్రానికి భారతదేశంలో థియేటర్లలో విడుదలకు ఆమోదం లభించలేదు. ‘అన్‌ఫ్రీడమ్’ సినిమా కథ వివిధ పాత్రల జీవితాల చుట్టూ తిరుగుతుంది. ఒకవైపు ఇది ఉగ్రవాదం, మత ఛాందసవాదం వంటి సమస్యలను ప్రస్తావిస్తూనే, మరోవైపు తమ సొంత గుర్తింపు, ప్రేమ, తాము కోరుకున్నట్లుగా జీవించే హక్కు కోసం పోరాడుతున్న వ్యక్తుల కథను ఆవిష్కరిస్తుంది.‘అన్‌ఫ్రీడమ్’ చిత్రాన్ని భారతదేశంలో విడుదల కోసం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కి సమర్పించారు. అయితే, చిత్రంలోని కొన్ని సన్నివేశాలు, సున్నితమైన అంశాలపై బోర్డు అభ్యంతరం తెలిపి, పలు మార్పులను సూచించింది. స్వలింగ సంపర్కానికి సంబంధించిన డైలాగులు, శృంగార సన్నివేశాలు, అలాగే ఉగ్రవాదానికి సంబంధించిన కొన్ని సీన్లు, డైలాగులను తొలగించాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. అయితే నిర్మాతలు మాత్రం సెన్సార్ బోర్డు సూచించిన మార్పులు చేయడానికి నిరాకరించారు. సన్నివేశాలను లేదా కంటెంట్‌ను మార్చడం వల్ల సినిమా అంతా ఎఫెక్టివ్ గా ఉండదని దర్శక నిర్మాతలు భావించారు. దీని తర్వాత, చిత్ర బృందం సెన్సార్ బోర్డు నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీల్ చేసింది. అయినప్పటికీ, ‘అన్‌ఫ్రీడమ్’ చిత్రాన్ని భారతదేశంలోని థియేటర్లలో విడుదల చేయడానికి అనుమతించలేదు. భారతదేశంలో విడుదల కానప్పటికీ ‘అన్‌ఫ్రీడమ్’ అంతర్జాతీయంగా పలు సినిమా ఈవెంట్లు, ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ లోనూ ప్రదర్శితమైంది. పలు సున్నితమైన అంశాలను చూపించిన తీరుకు పలు ప్రశంసలు, అవార్డులు కూడా వచ్చాయి. సెన్సార్‌షిప్, భావ ప్రకటనా స్వేచ్ఛ, భారతీయ సినిమాలో సున్నితమైన అంశాల చిత్రీకరణపై చర్చలను రేకెత్తించిన చిత్రాలలో ‘అన్‌ఫ్రీడమ్’ సినిమాను ఒకటిగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంది.

# తొలిసారి ‘హారర్ కామెడీ’ బాటలో మాస్ మహారాజా



బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలైతే ఎలా ఉంటుందో మాస్ మహారాజా రవితేజ మరోసారి నిరూపించారు. ఇటీవల విడుదలైన ‘ఇరుముడి’ చిత్రం ఘనవిజయం సాధించి థియేటర్లలో కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఈ చిత్రం తాజాగా రూ. 200 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ సైతం అభిమానులను విశేషంగా ఆకర్షిస్తోంది. సినిమా ఆరంభంలో బేబీ నక్షత్ర, రవితేజ, ప్రియా భవానీ శంకర్‌లపై చిత్రీకరించిన అన్‌సీన్ స్టిల్‌ను చిత్ర దర్శకుడు శివ నిర్వాణ పంచుకుంటూ సక్సెస్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న రవితేజ, తన భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో వేగాన్ని పెంచడమే కాకుండా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే సరికొత్త పంథాను ఎంచుకుంటున్నారు. ఎప్పుడూ రొటీన్ మాస్, కమర్షియల్ ఫార్ములాకే పరిమితం కాకుండా, కెరీర్‌లోనే మునుపెన్నడూ చేయని వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ సరికొత్త ప్రయాణంలో భాగంగా టాలీవుడ్‌లో వైవిధ్యమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయతో రవితేజ చేతులు కలిపారు. ‘సరిపోదా శనివారం’ వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వివేక్ ఆత్రేయ సిద్ధం చేసిన కథ రవితేజను అమితంగా ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రవితేజ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నడూ టచ్ చేయని ‘హారర్ కామెడీ’ జోనర్‌లోకి తొలిసారిగా అడుగుపెడుతుండటం సినీ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణంగా మాస్ యాక్షన్, ఫ్యామిలీ డ్రామా, క్రైమ్ థ్రిల్లర్లతో పాటు పక్కా ఎంటర్‌టైనర్లలో రవితేజ తన మార్క్ చూపించారు.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAI, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/